
ఫ్రీజాబ్ ఎలర్ట్.కామ్ – డైలీ పి.డి.ఎఫ్
అన్ని పోటీ పరీక్షల కరెంట్ ఎఫైర్స్ లో ముందడుగు
కరెంట్ ఎఫైర్స్
క్విజ్
జాబ్ ఎలర్ట్స్
WWW.FREEJOBALERT.COM

## UNDP అంబాసిడర్‌గా పద్మాలక్ష్మి

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) నూతన గుడ్‌విల్ అంబాసిడర్‌గా టెలివిజన్ రంగానికి చెందిన భారత సంతతి అమెరికన్, ప్రముఖ ఆహార నిపుణురాలైన పద్మాలక్ష్మి నియమితులయ్యారు. అసమానతలను రూపుమాపడం, వివక్షతను తొలగించటం, సాధికారత వంటి లక్ష్యాలను సాధించడానికి UNDP గుడ్‌విల్ అంబాసిడర్‌ను నియమిస్తుంది.

## ఫ్రాన్స్ స్కూళ్లలో స్మార్ట్ ఫోన్‌పై నిషేధం

ప్యారిస్‌లో స్మార్ట్ ఫోన్‌లు చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ళ వరకు ప్రతిఒక్కరూ ఫోన్లకు బానిసలు అయినారు. 15 సం||లోపు పిల్లలు స్కూళ్లలో స్మార్ట్ ఫోన్‌లు వాడకూడదు అని నిషేధించింది. ప్రపంచంలో తొలిసారిగా స్కూళ్లలో స్మార్ట్ ఫోన్‌లను నిషేధించిన దేశంగా ఫ్రాన్స్ రికార్డు సృష్టించింది.

## చైనా రైలు ప్రాజెక్టును రద్దు చేసిన మలేషియా

చైనా తోడ్పాటుతో దాదాపు 20 బిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన రైలు ప్రాజెక్టును మలేషియా ప్రభుత్వం రద్దు చేసింది. మలేషియాలోని ఈస్ట్‌కోస్ట్ రైల్ ప్రాజెక్టును మలేషియా ప్రభుత్వం రద్దుచేసింది.

## శాంతి ఒప్పంద విధివిధానాలకు అమెరికా, తాలిబన్ల అంగీకారం

గత 17 సం||లుగా ఆఫ్గానిస్తాన్‌లో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే రీతిలో శాంతి ఒప్పందానికి విధివిధానాలు రూపొందాయి. ఈమేరకు అమెరికాకు, తాలిబన్లకు మధ్య అంగీకారం కుదిరింది. దీనికి బదులుగా అమెరికా అమెరికా ఆఫ్గానిస్తాన్ నుంచి సైనిక బలగాలను ఉపసంహరించుకోవాలి.

## ఆగ్రా మెట్రో రైలు ప్రాజెక్టుకు శంకుస్థాపన

ఉత్తరప్రదేశ్‌లో ఆగ్రా మెట్రో ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. అలాగే లక్నో ఉత్తర-దక్షిణ కారిడార్ మెట్రో సేవలను ప్రారంభించిన ఆయన వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయం అప్రోచ్ రోడ్డు సుందరీకరణ ప్రాజెక్టుకు సంకుస్థాపన చేశారు.

## ఆర్థికశాఖ కార్యదర్శిగా సుభాష్ చంద్ర గార్గ్

కేంద్ర ఆర్థికశాఖ నైతన కార్యదర్శిగా సుభాష్ చంద్ర గార్గ్‌ను నియమిస్తూ కేంద్ర నియామకాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. దీనితో అజయ్ నారాయణ్ ఝూ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

## సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ

సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ S.V.రమణ నియమితులయ్యారు. సుప్రీంకోర్టుకు వచ్చే కేసుల్లో పేదలకు అవసరమైన న్యాయ సాయం చేసే బాధ్యతను ఈ కమిటీ చూస్తుంది. ఈ పదవిలో సీనియర్ న్యాయమూర్తులను నియమిస్తారు.

## రాధాదేవి, శాంతికి నారీ శక్తి పురస్కారం

TTD మహిళా క్షురకుల సంఘం అధ్యక్షురాలు కగ్గనపల్లి రాధాదేవి, ఇస్రో మహిళా శాస్త్రవేత్త మున్నుస్వామి శాంతిలకు నారీ శక్తి పురస్కారం లభించింది. మహిళాదినోత్సవం పురస్కరించుకొని ఢిల్లీలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను ప్రధానం చేశారు.

## జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ

జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ కార్యనిర్వాహఖ అధ్యక్షుడిగా జస్టిస్ బాబ్డే నియమితులయ్యారు. ఈయన జస్టిస్ AK.సిక్రి స్థానంలో నియమితులయ్యారు.

## తెలంగాణ కోలాటంకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు

తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించిన సామూహిక మహిళా కోలాటం ప్రదర్శనకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు లభించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని 74 మందితో సామూహిక కోలాటం నిర్వహించారు.

## స్పెషల్ స్టోరీ

## 91వ ఆస్కార్ అవార్డులు - 2019

91వ వార్షిక అకాడమీ అవార్డుల (2019 ఆస్కార్ అవార్డులు) ప్రధానోత్సవం ఫిబ్రవరి 2019 సంవత్సరం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లోని డాల్బి థియేటర్‌లో జరిగింది. వ్యాఖ్యాత లేకుండా ఈ ఉత్సవం జరగడం విశేషం. 1989 తర్వాత వ్యాఖ్యాత లేకుండా ఆస్కార్ అవార్డుల ఉత్సవం జరగడం ఇది రెండవసారి. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ సంస్థ ప్రతి సంవత్సరం ఈ అవార్డులను ప్రధానం చేస్తుంది. 2019వ సంవత్సరానికి ఆస్కార్ ఉత్తమ చిత్రం పురస్కారాన్ని గ్రీన్ బుక్ కైవసం చేసుకుంది. ఓ యధార్థ సంఘటన ఆధారంగా పీటర్ ఫర్రెల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. 1962వ సం|| నల్లజాతీయుడైన జాజ్ సంగీత కళాకారుడు డాన్ షిర్లీ బౌన్సర్‌గా పనిచేసే ఫ్రాంక్‌ను తన కారు డ్రైవర్‌గా నియమించుకొని అమెరికాలో చేసిన పర్యటన ఈ చిత్రానికి కథాంశం. 2019 సం||నికి బొహెమియన్ రప్సోడీ చిత్రం అత్యధికంగా నాలుగు ఆస్కార్ పురస్కారాలు కైవసం చేసుకుంది.

**ఆస్కార్ అవార్డుల విజేతల వివరాలు :**

ఉత్తమ చిత్రం - గ్రీన్‌బుక్
ఉత్తమ విదేశీ భాషా చిత్రం - రోమా (మెక్సికో)
ఉత్తమ నటుడు - రమీ మాలెక్ (బొహెమియన్ రప్సోడీ)
ఉత్తమ నటి - ఒలీవియా కొల్‌మాన్ (ది ఫేవరెట్)
ఉత్తమ దర్శకుడు - అల్ఫోన్సో కువరన్ (రోమా)
ఉత్తమ సహాయ నటుడు - మహెర్షలా అలీ (గ్రీన్ బుక్)
ఉత్తమ సహాయ నటి - రెజీనా కింగ్ (ఇఫ్ బీల్ స్ట్రీట్ కుడ్ టాక్)

## క్విజ్

1) UNO అభివృద్ధి కార్యక్రమం (UNDP) నకు నూతన అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?
(A) పద్మాలక్ష్మి
(B) లక్ష్మివిలాస్
(C) ఉషా అగర్వాల్
(D) ఏదీకాదు
Ans:A

2) ప్రపంచంలోనే తొలిసారిగా ఏదేశం స్కూళ్లలో స్మార్ట్ ఫోన్‌లను నిషేధించింది?
(A) జర్మనీ
(B) ఫ్రాన్స్
(C) స్వీడన్
(D) డెన్మార్క్
Ans:B

3) చైనా రైలు ప్రాజెక్టును రద్దు చేసిన దేశం ఏది?
(A) మలేషియా
(B) ఇండోనేషియా
(C) జర్మనీ
(D) ఇటలీ
Ans:A

4) ఏఏదేశాల మధ్య శాంతి ఒప్పంద విధి విధానాలు కుదిరాయి?
(A) అమెరికా
(B) ఆఫ్ఘానిస్తాన్
(C) A & B
(D) ఏదీకాదు
Ans:C

5) ఆగ్రా మెట్రో రైలు ప్రాజెక్టుకు ఎవరు శంకుస్థాపన చేశారు?
(A) రాష్ట్రపతి
(B) స్పీకర్
(C) ప్రధానమంత్రి
(D) ఉపరాష్ట్రపతి
Ans:C

6) కేంద్ర ఆర్థికశాఖ నూతన కార్యదర్శిగా ఎవరు నియమితులయ్యారు?
(A) మనేంద్ర సింగ్
(B) సుభాష్ చంద్ర గార్గ్
(C) ఉషారాణి
(D) వెంకటేశ్వర్లు
Ans:B

7) సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
(A) S.V.రమణ
(B) ఆనందరావు
(C) విగ్నేశరావు
(D) బాపు-2
Ans:A

8) ఈక్రింది వారిలో ఎవరికి నారీశక్తి పురస్కారాలు లభించాయి?
(A) రాధాదేవి
(B) శాంతి
(C) A & B
(D) ఏదీకాదు
Ans:C

9) జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
(A) జస్టిస్ బాబ్డే
(B) సార్వనిత
(C) ఫణి భూషణ్
(D) విజయానంద్
Ans:A

10) ఈక్రిందివాటిలో దేనికి తెలంగాణలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు లభించింది?
(A) భరతనాట్యం
(B) కూచిపూడి
(C) కోలాటం
(D) ఏదీకాదు
Ans:C

## JOB ALERTS

**RRB Recruitment 2019**
Exam Name: Ministerial & Isolated Category Posts
Vacancies: 1665
Qualification: 10+2, Any Degree, PG
Last Date: 07-04-2019
Online Apply Link
https://bit.ly/2TG5gwD

**SSC Recruitment 2019**
Exam Name: CHSL (10+2) Exam
Qualification: 12th Class
Last Date: 05-04-2019
Online Apply Link
https://bit.ly/2ECIDkc

**RRB Recruitment 2019**
Vacancies: 1937
Exam Name: Paramedical Staff
Qualification: GNM, 12th Class, Diploma, Any Degree, PG
Last Date: 02-04-2019
Online Apply Link
https://bit.ly/2SMPTOk

**LIC Recruitment 2019**
Vacancies: 590
Exam Name: AAO
Qualification: Any Degree, PG, CA
Last Date: 22-03-2019
Online Apply Link
https://bit.ly/2ThK291

**Indian Navy Recruitment 2019**
Vacancies: 554
Exam Name: Tradesman Mate
Qualification: 10th Class, ITI
Last Date: 15-03-2019
Online Apply Link
https://bit.ly/2EzIFuz

**FCI Recruitment 2019**
Vacancies: 4103
Exam Name: JE, Typist, Asst & Steno
Qualification: Diploma, Degree (Engg)
Last Date: 25-03-2019
Online Apply Link
https://bit.ly/2T6fUwy

**RRB Recruitment 2019**
Vacancies: 35277
Exam Name: NTPC
Qualification: 12th Class, Any Degree
Last Date: 31-03--2019
Online Apply Link
https://bit.ly/2SjOFdc

**APDSC Recruitment 2019**
Vacancies: 602
Exam Name: School Asst (Special Education)
Qualification: Diploma, B.Ed, Spl.B.Ed
Last Date: 12-03-2019
Online Apply Link
https://bit.ly/2ScG0tj

**APPSC Recruitment 2019**
Vacancies: 430
Exam Name: Forest & Asst Beat Officer
Qualification: 10+2
Last Date: 27-03-2019
Online Apply Link
https://bit.ly/2RZ4MNk

**NTA Recruitment 2019**
Exam Name: UGC NET June 2019
Last Date: 30-03-2019
Online Apply Link
https://bit.ly/2DgRK8v

**BSNL Recruitment 2019**
Vacancies: 198
Exam Name: JTO
Qualification: B.E/ B.Tech
Last Date: 12-03-2019
Online Apply Link
https://bit.ly/2GcvfE